క్లుప్తంగా

డ్రైనేజీ పనులు ప్రారంభం



డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న పద్మారెడ్డి

మాడ్గుల: మాడ్గుల మండలంలోని అప్పారెడ్డిపల్లిలో రూ.3లక్షలతో చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను శుక్రవారం ఎంపీపీ పద్మారెడ్డి ప్రారంభించారు. దశలవారీగా గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ప్రజలందరూ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పద్మ, ఉపసర్పంచ్ యాదయ్య, వార్డు సభ్యులు వెంకట్‌రెడ్డి, మహేష్‌గౌడ్, వెంకటయ్య, పంచాయితీ కార్యదర్శి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని నాగన్‌పల్లి, పోల్కంపల్లి, ముకునూర్, దండుమైలారంలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో శనివారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పాల్గొంటారని ఎంపీడీఓ వెంకటమ్మ, మండల ఏఈ ఇంద్రసేనారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనతో తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

హౌస్ పెయింటర్స్ నూతన కమిటీ ఎన్నిక



కార్యవర్గాన్ని సన్మానించిన సభ్యులు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణ హౌస్ పెయింటర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా వస్పుల మహేశ్‌ను ఎన్నుకున్నారు. ఆమనగల్లు పట్టణంలో శుక్రవారం నిర్వహించిన హౌస్ పెయింటర్స్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశంలో ఈ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వస్పుల మహేశ్, ఉపాధ్యక్షుడిగా మహేశ్, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్, కోశాధికారిగా వెంకటేశ్, సభ్యులుగా సయ్యద్, మస్తాన్, శేఖర్, నందు, దేవ, జంగయ్య, చంద్రయ్య, మహేశ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించారు.

స్టడీ మెటీరియల్ అందజేత



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తున్న దాతలు

ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని ముర్తుజపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం గ్రామానికి చెందిన మెండె చంద్రశేఖర్, బోదాసు చంద్రశేఖర్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్, బహుమతులు అందించారు. పాఠశాలకు భారత రాజ్యాంగం పుస్తకాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మణిపాల్‌రెడ్డి, ఉపాధ్యాయుడు ఆంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సేవలతోనే సమాజంలో గుర్తింపు

జెడ్పీటీసీలు వెంకటేశ్, దశరథ్‌నాయక్



కార్మికులకు సరుకులు అందజేస్తున్న నాయకులు

కడ్తాల్: సేవా కార్యక్రమాలతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం లభిస్తాయని తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్, కడ్తాల్ జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వైస్ ఎంపీపీ ఆనంద్ పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని పలుచోట్ల మొక్కలు నాటడంతో పాటు, గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి ఒక్కరూ సేవభావం అలవర్చుకోవాలని, ఆపదలో ఉన్నవారికి తమవంతు సహాయం చేయాలని సూచించారు. పర్యావరణ రక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలని, పేద ప్రజలకు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్ గుప్తా, సర్పంచ్‌లు హరిచంద్‌నాయక్, తులసీరాం, ఎంపీటీసీ ప్రియారమేశ్, నాయకులు.. లాయక్‌అలీ, నర్సింహ, పాండు, మహేశ్, సేవ్యా, గణేశ్, వినయ్, రాఘవేందర్ తదితరులు ఉన్నారు.



కడ్తాల్: పోలీస్ స్టేషన్ వద్ద జెండా ఎగురవేసిన సీఐ శివప్రసాద్



మాడ్గుల: స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారులు



ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపల్ కార్యాలయంలో..



యాచారం: జెండావిష్కరణలో జెడ్పీటీసీ జంగమ్మ తదితరులు



తుర్కయంజాల్: జెండావిష్కరణలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి, చైర్‌పర్సన్ అనురాధ

గణతంత్ర వేడుకలు

గణతంత్ర దినోత్సవాన్ని ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాల్లో శుక్రవారం ఘనంగా జరుపుకొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాలు, వాడవాడల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. గణతంత్ర దినోత్సవం విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

- సాక్షి, నెట్‌వర్క్



ఆమనగల్లు: స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు



మంచాల: ఎంపీడీఓ కార్యాలయంలో..



ఇబ్రహీంపట్నం: మున్సిపల్ కార్యాలయంలో..



తలకొండపల్లి: సింగిల్‌విండో కార్యాలయంలో..



తలకొండపల్లి: చిన్నారులకు పలకలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ సక్రీ,టీచర్లు



ఆమనగల్లు: గణతంత్ర దినోత్సవ ర్యాలీలో విద్యార్థులు



తలకొండపల్లి: జెండా ఎగురవేస్తున్న టీఎస్ఎస్‌ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్



అబ్దుల్లాపూర్‌మెట్: సహకార సంఘం కార్యాలయంలో..

ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తాం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తామని ఎమ్మెల్యే నారాయణరెడ్డి అన్నారు. పంట పొలాలకు సాగునీరు అందించి ఈ ప్రాంతంలో వ్యవసాయాన్ని అభివృద్ధి పర్చుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మండల పరిధిలోని ఖానాపూర్‌లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని శుక్రవారం సర్పంచ్ వెంకట్రాంరెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. మాజీ సీఎం కేసీఆర్ పాలమూర్-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. సర్పంచ్ వెంకట్రాంరెడ్డి, ఎంపీడీఓ శ్రీకాంత్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులు మోహన్‌రెడ్డి, డేవిడ్, రేణురెడ్డి, ఎంపీటీసీ సరిత, గణేషుగుప్తా, సర్పంచ్‌లు శ్యాంసుందర్‌రెడ్డి, కిష్టమ్మ, ఎంపీటీసీలు రమేష్, అంబాజీ, భగవాన్‌రెడ్డి, శ్రీనివాసమూర్తి, వెంకటయ్య, యాదయ్య, రవి, జనార్దన్, రవి, నర్సింహ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన

ఇబ్రహీంపట్నం: బైక్‌లు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్‌ఐ మారయ్య అన్నారు. రోడ్డు అండ్ సేఫ్టీ మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఇబ్రహీంపట్నం చెరువు కట్ట సమీపంలో హెల్మెట్ ధరించని వాహనదారులను నిలిపి అవగాహన కల్పించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ.. హెల్మెట్ ధరించకపోవడంతో చిన్న ప్రమాదాల్లో సైతం కింద పడినప్పుడు తలకు బలమైన గాయాలు తగిలి మృత్యువాత పడుతున్నారన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుతామని, రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. నిబంధనలు పాటించనవారిపై చర్యలు తప్పవన్నారు. ఎస్‌ఐ నాగరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ఆమగనల్లు: ఆమనగల్లు పట్టణంలోని 11కేవీ కాటన్ మిల్లు ఫీడర్ లైన్‌లో విద్యుత్ మరమ్మతుల నేపథ్యంలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఆమనగల్లు విద్యుత్ ఏఈ సీతారాం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమనగల్లు, ముర్తుజపల్లి, మంగళపల్లి, మేడిగడ్డ, చింతలపల్లి, జంగారెడ్డిపల్లి, సంకటోనిపల్లిలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

పెద్దఅంబర్‌పేట సబ్‌స్టేషన్ పరిధిలో..

అబ్దుల్లాపూర్‌మెట్: పెద్దఅంబర్‌పేట విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని 33/11 కేవీ విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల నేపథ్యంలో శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ చంద్రమౌళి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు సాయినగర్ కాలనీ, లక్ష్మీ కుటీర్, శిల్పి కాలనీ, బ్యాంక్ కాలనీ, యాదాద్రినగర్, శాంతినగర్, బలిజగూడ రోడ్డు పరిసర ప్రాంతాలు, సదా శివ, తార గృహాలు, గండి చెరువు రోడ్డు పరిసర ప్రాంతాలు, 5వ వార్డు, పెద్దఅంబర్‌పేట, మునుగనూరు రోడ్డు పరిసర ప్రాంతాలు, శివగంగ కాలనీ, స్వగృహ వెంచర్, అంబికానగర్, భువనేశ్వరి నగర్, మైత్రి సిరిపురం, కోహెడ రోడ్డు పరిసర ప్రాంతాలు, మునుగనూరు రోడ్డు పరిసర ప్రాంతాలు, వినాయక్ నగర్, పోలీస్ కాలనీ, వార్డ్ అండ్ డీడ్ పరిసర ప్రాంతాలు, మైత్రి కుటీర్, తారాపురి కాలనీ, రామకృష్ణపురం, లక్ష్మారెడ్డి పాలెం, సాయికుటీర్, మల్లికార్జున్ నగర్, సూర్యవంశీ, కళానగర్, మైత్రి లహరి, సత్తిరెడ్డి కాలనీ, పోచమ్మ కాలనీ, ఇటిక్యాల లేఅవుట్, సాయివిహార్, శ్రీరామనగర్ కాలనీ, పసుమాముల, శ్రీనగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. అదే విధంగా వనస్థలిహిల్స్, కుత్బుల్లాపూర్, తిమ్మాయిగూడ, గౌరెల్లిలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

సర్పంచ్ కుమార్

తలకొండపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని సర్పంచ్ బక్కి కుమార్ అన్నారు. విద్యార్థులు తాము కోరుకున్న లక్ష్యాన్ని సాధించేవరకు విద్యాభ్యాసం కొనసాగించాలని సూచించారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని చంద్రధనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, నాయకులతో కలిసి సర్పంచ్ కుమార్ రూ.12 లక్షల విలువ చేసే 3 డిజిటల క్లాస్ బోర్డులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శోభారాణి, ఉప సర్పంచ్ సుధాకర్, కార్యదర్శి, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



డిజిటల్ క్లాస్ బోర్డులను ప్రారంభించిన సర్పంచ్ కుమార్

భోజనశాల ప్రారంభం



భోజనశాలను ప్రారంభిస్తున్న సంగీత

తలకొండపల్లి: గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తామని సర్పంచ్ సంగీత అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల పరిధిలోని వెల్జాల్‌లో జిల్లా పరిషత్ నిధుల నుంచి నిర్మించిన మహిళా సమాఖ్య భవనం, ప్రభుత్వ పాఠశాలలో డైనింగ్ హాల్ (భోజనశాలను)ను జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ముజీబుర్ రహ్మాన్‌తో కలిసి సర్పంచ్ ప్రారంభించారు. మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, ఎంపీటీసీ అంబాజీ, ఉప సర్పంచ్ అజీజ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములుకండి

సర్పంచ్ అనురాధ

మాడ్గుల: గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని సర్పంచ్ అనురాధ, ఎంపీటీసీ సభ్యుడు బట్టు కిషన్‌రెడ్డి అన్నారు. మాడ్గుల మండలం కోలుకులపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన నీటిశుద్ధి కేంద్రాన్ని శుక్రవారం వారు ప్రారంభించారు. అలాగే పాఠశాల ఆవరణలో నిర్మించే స్టేజి నిర్మాణానికి వారు శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి దాతలు ముందుకురావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దళపతి గౌడ్, శ్రీను, వెకన్న, రాజు, సాయి, పెద్దయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



వాటార్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ అనురాధ

సైన్స్ ఫెయిర్‌లు నిర్వహించాలి

కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ ఐలయ్య



ప్రయోగాలను పరిశీలిస్తున్న ఐలయ్య తదితరులు

తుర్కయంజాల్: సైన్స్ ఫెయిర్‌ల నిర్వహణతో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోశిక ఐలయ్య తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధి కమ్మగూడలోని కాకతీయ గ్రూప్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించారు. పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, జోనల్ ప్రిన్సిపాల్ రమేష్, డైరక్టర్లు పావని, రమేష్, ప్రిన్సిపాల్ ప్రవీణ్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

లింగబలిజల అభివృద్ధికి కృషి

సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్

కడ్తాల్: వీరశైవ లింగాయత్ లింగబలిజ సమాజ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మిర్యాణం అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శివాలయంలో ఆ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డితో కలిసి సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. వీరశైవ లింగాయత్ లింగబలిజ సమాజంలోని పేదలను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేయాలని కోరారు. సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నేతి మల్లేశ్, గాజుల వెంకటేశ్, మండల అధ్యక్షుడు సర్వేశ్వర్, గౌరవ అధ్యక్షుడు మిర్యాణం మల్లప్ప, శరణు బసప్ప, నాయకులు బుచ్చప్ప, నాగప్ప, వీరేశ్, వినోద్, కుమార్, రాఘవేందర్, సుధాకర్, రమేశ్, మహేశ్, రాజేశ్ పాల్గొన్నారు.

'నేలతల్లి' సేవలు అభినందనీయం

సీఐ శివప్రసాద్

కడ్తాల్: స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీఐ శివప్రసాద్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో 'నేలతల్లి' ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులు, వికలాంగులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ శివప్రసాద్ మాట్లాడుతూ.. స్వచ్ఛంద సేవ చేయాలనే ఆలోచనతో యువకులు నేలతల్లి ఫౌండేషన్ ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని అన్నారు. అనంతరం 200 మందికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ ఫౌండేషన్ అధ్యక్షుడు చంటి, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు హన్మానాయక్, భాస్కర్‌రెడ్డి, బీచ్యానాయక్, చందోజీ, లాయక్‌అలీ, వెంకటేశ్, జహంగీర్ అలీ, ఫౌండేషన్ సభ్యులు శ్రీను, జయేందర్, హరి, సిద్ధు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న సీఐ శివప్రసాద్

'ఈపాస్' ద్వారానే ఎరువుల విక్రయాలు

ఏఓ రాజు



రైతుసేవా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏఓ రాజు

తలకొండపల్లి: ఈపాస్ యంత్రాల ద్వారానే ఎరువులను విక్రయించాలని ఏఓ రాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రాన్ని తహసీల్దార్ రంగారెడ్డితో కలిసి ఏఓ తనిఖీ నిర్వహించారు. ఫర్టిలైజర్ నిల్వలు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. యాసంగి సీజన్‌కు అవసరముగు ఎరువులను నిల్వ చేసుకోవాలని ఏఓ చెప్పారు. 59 మెట్రిక్ టన్నుల డీఏపీ, 25 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఏఓ తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రంగారెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

వైస్ ఎంపీపీ ఆనంద్

కడ్తాల్: క్రీడలతో శారీరక వ్యాయామంతో పాటు స్నేహభావం పెంపొందుతుందని వైస్ ఎంపీపీ ఆనంద్ అన్నారు. మండల పరిధిలోని కొంగ్రిగాన్ బోడ్ తండా పంచాయతీ పరిధిలోని పెద్దారెడ్డి చెరువుతండాలో కేపీఎల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక వికాసంతో పాటు, ఒత్తిడిని జయించవచ్చని, ఆరోగ్యమయ జీవితానికి క్రీడలు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు, యువకులు చదువుతో పాటు, క్రీడలపై దృష్టిసారించాలని కోరారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులకు స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు మరింత ప్రోత్సాహం అందించి వారిలో దాగిఉన్న ప్రతిభను వెలుగులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనునాయక్, నాయకులు రాఘవేందర్, రాజు, వినయ్, వెంకటేశ్, గణేశ్‌నాయక్, సైదులు తదితరులు ఉన్నారు.



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఆనంద్

క్యాలెండర్ ఆవిష్కరణ

తలకొండపల్లి: వ్యవసాయానికి అనుబంధంగా గొర్రెలు, మేకల పెంపకం చేపట్టాలని ఎంపీడీఓ శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో గొర్రెలు, మేకల పెంపకందారుల క్యాలెండర్‌ను పెంపకందారులతో కలిసి ఎంపీడీఓ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెంపకందారులు జిల్లెల పెంటయ్య, తిరుపతి, రాములు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీడీఓ, నాయకులు